**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/163/2018. తేది:03-11-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ అధికారులకు మూడురోజులపాటు ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం శని వారం ముగిసింది. విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్‌హాల్‌లో నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమానికి ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన ధృవీ కరణ అధికారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు నూతన వంగడాల లక్షణాలపై సమగ్ర సమాచారం పొందాలని, అలాగే వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విత్తన ఉత్పత్తిలో రైతులు స్వయం సమృద్ధిని సాధించేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని అధికా రులు వారికి అందజేయాలని సూచించారు. విత్తనోత్పత్తిలో విత్తన ధృవీకరణ చాలా కీలకమని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా రైతులకు విత్తనోత్పత్తిపై ఆధునిక పరిజ్ఞానం అంద జేయడానికి కృషి చేయాలని సూచించారు.

విశ్వవిద్యాలయంలోని విత్తన పరిశోధన మరియు సాంకేతిక పరిజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో 28 మంది విత్తన ధృవీకరణ అధికారులు పాల్గొన్నారు. విత్తనోత్పత్తిలో అపా రమైన అనుభవం ఉన్న విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ప్రైవేటు సంస్థల అధికారులు శిక్షణ ఇచ్చారు. విత్తన నాణ్యత, విత్తనోత్పత్తి, విత్తన చట్టాలు, విత్తనాలనాణ్యతా పరీక్షలపై వారికి శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో విత్తన ధృవీకరణ సంస్థ సంచాలకులు డా॥కేశవులు, పరిశోధనా సంచాల కులు డా॥జగదీశ్వర్, ఎస్ఆర్‌టిసి డైరెక్టర్ డా॥నగేశ్‌కుమార్‌తోపాటు పలువురు సీనియర్ శాస్త్ర వేత్తలు డా॥ఝాన్సి, డా॥పరిమళ, డా॥సుజాత, పద్మశ్రీ, డా॥రజియ, డా॥స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి